15 MAR sdp 14-03-2024 19:58 Page 1

జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి - 1 సంచిక - 103 | 15 మార్చి 2024 | సిద్దిపేట | శుక్రవారం | పేజీలు 4






# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

- పార్టీలకతీతంగా పనిచేస్తా
- తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుస్తా..
- గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరూ ఇబ్బందులు పడొద్దు
- నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది..
- పాఠశాలల్లో ఏది కావాలన్నా చేయిస్తా..
- విద్యకు సర్కారు అధిక ప్రాధాన్యం
- వైద్య పరంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాం
- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

– మామిడి శ్రీనివాస్ గౌడ్ సిద్ధిపేట బ్యూరో

పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపెట్ మండలంలో 1.1 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

- అక్కన్న పేట అనభేరి ప్రభాకర్ రావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..
- మీ అందరి ది హుస్నాబాద్ ఎమ్మెల్యే గా ఎన్నికైన తరువాత మంత్రి గా అవకాశం వచ్చింది..
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మీకు గౌరవం ఇచ్చే విధంగా మీ ఎమ్మెల్యే ఎవరు అంటే పొన్నం ప్రభాకర్ అని చెప్పే విధంగా గౌరవం చేస్తా..
- నాకున్న శక్తి హుస్నాబాద్ అభివృద్ది కోసం పని చేస్తా..
- ఎన్నికైన మొదటిసారి అధికారులతో నియోజకవర్గంలో 307 హబిటేషన్స్ సమావేశం ఏర్పాటు చేశా...
- నియోజకవర్గంలో నీటి సమస్య రావద్దని ముందస్తు చర్యలు తీసుకున్నాం..
- కరువు బిఆరెస్ వల్ల రాలేదు..ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ లో రాలేదు..
- సెప్టెంబర్ లో వర్షాలు పడలేదు..
- వర్షాలు పడలేదు కాబట్టి నీటికి ఇబ్బంది ఉంది..
- నియోజకవర్గంలో అభివృద్ధి కోసం Sdf నిధులతో పాటు ప్రత్యేక ప్రణాళిక తయారు చేశా..
- ఈ రోజే నీటి కొరత లేకుండా 3.4 కోట్ల నిధులు మంజూరయ్యాయి..
- ఎక్కడ నీటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి..
- పాఠశాలల్లో కిచెన్ షేడ్స్ , టాయిలెట్స్ , ఓపెన్ జిమ్ ల నిర్మాణం చేపడుతున్నాం..
- 19 గ్రామాల్లో ఎలాంటి పనులు చేపట్టనివి ఉన్నాయి..
- అక్కడ ఈ సమస్య ఉన్న sdf నిధులు మంజూరు చేస్తా.. ఎన్నికల కోడ్ వచ్చే లోపు పూర్తి చేసుకోవాలి..
- రాజకీయాలకు అతీతంగా సమస్య పరిష్కారిస్తా..
- మీరే మండలం ఏర్పాటు చేశారు.. మీరే మండల కార్యాలయాలు తేలేదు..
- ముఖ్యమంత్రి గారు విద్య కి ప్రాధాన్యత ఇచ్చారు ..
- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు
- పాఠశాలల్లో టాయిలెట్స్ ,కిచెన్స్ అదనపు తరగతి గదులు నిర్మాణం పూర్తి చేసుకుందాం..
- మన నియోజకవర్గంలో ప్రతి పాఠశాల రూపు రేఖలు మారుస్తాం..
- నేను విద్యార్థి నాయకుడి నుండి
- మొదట తాగు నీటికి ప్రాధాన్యత ,తరువాత విద్యా , వైద్యం కి ప్రాధాన్యత కల్పిస్తాం..
- రాష్ట్ర ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తుంది .
- గౌరవేల్లి కాలువలు పూర్తి చేసి రైతాంగానికి నీరు అందిస్తాం..
- రైతులకు సాగు నీరు అందినప్పుడే నా కల నెరవేరుతుంది
- హుస్నాబాద్ లో 100 పడకల ఆసుపత్రి నీ 250 పడకల ఆసుపత్రి గా మారుస్తాం..
- విద్యా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తం..
- ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రవాణా శాఖ మంత్రిగా బయటకు రాగానే మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించాం..
- 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు..
- దేవాలయాల దర్శనం పెరిగింది..
- 2 వేల కొత్త బస్సుల కొనుగోలు చేస్తున్నాం..
- 3 వేల ఉద్యోగ నియామకాలు చేస్తున్నాం..
- ఆర్టీసి కళకళలాడుతుంది
- ఆర్టీసి నష్టాల నుండి బయటపడుతుంది ..
- 500 కే గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం...
- భద్రాద్రి సాక్షిగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించాం..
- నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం..
- కొత్త రేషన్ కార్డులు ప్రారంభిస్తున్నం..
- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాము..
- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ..
- మండల కార్యాలయానికి కావాల్సిన వసతులు కల్పిస్తాం..
- సెవలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో నిన్ననే కార్పోరేషన్ ను ఏర్పాటు చేశాం..
- రెడ్డిలకు రెడ్డి కార్పోరేషన్, వైశ్యులకు వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేశాం..
- హుస్నాబాద్ ఎమ్మెల్యే గా హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా .
- ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిటిసి, జడ్పీటిసి, పార్టీ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా

## ఇసుక అక్రమ రవాణాపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ & కోహెడ పోలీసుల దాడులు

– మామిడి శ్రీనివాస్ గౌడ్ సిద్ధిపేట బ్యూరో

కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగేళ్లపల్లి, గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా పై ట్రాక్టర్ లో చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది కోహెడ పోలీసులు కలసి వెళ్లి పట్టుకున్నారు కోహెడ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్య తీసుకుంటారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, కోహెడ పోలీసులు సంయుక్తంగా మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన






(నిజామాబాద్ ఇదీసంగతి)

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా అధికారులు వీ.సీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2, 3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలు కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని అన్నారు. కాగా, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం ఇత్యాది మౌలిక వసతులను అమ్మ పాఠశాల కమిటీల ద్వారా నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తయ్యేలా చూడాలని, జూన్ 10వ తేదీ లోపు వసతుల కల్పన పనులన్నీ పూర్తి కావాలని గడువు విధించారు.

జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డి ఎం ఎఫ్ టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయాగౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావు , ఈ డి. ఎస్సీ కార్పొరేషన్ రమేష్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు శశికళ, నాగోరావు, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, ఏ డి. మైన్స్ సత్యనారాయణ, మెప్మా పీ.డీ రాజేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయండి

## - యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్



(నిజామాబాద్ ఇదీసంగతి)

వచ్చే లోకసభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించడానికి కోసం యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ పిలుపు నిచ్చారు .గురువారం జిల్లా నగర యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ భవన్ లో నిర్వహిచారు , ఈ కార్యక్రమాలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి, ప్రధాన కార్యదర్శి సామ్రాట్, సోషల్ మీడియా ఇంచార్జి నీహార్ అసెంబ్లీ అధ్యక్షులు ప్రీతం, నరేష్, నాగేంద్ర, ఫర్హాన్, శ్రీకాంత్లు పాల్గొన్నారు . రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో . యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం చేయాలనీ నిర్ణయించారు . ఈ సందర్భంగా డోర్ టు డోర్ కరపత్రాలను ఆవిష్కరించారు. అదేవిధంగా నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ కులాల అభివృద్ధి కొరకు కార్పొరేషన్ల ఏర్పాటు చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# పులి వచ్చిందంటూ పుకార్లు

## - ఉలిక్కి పడ్డ స్థానికులు - రంగంలోకి అటవీశాఖ అధికారులు



(నిజామాబాద్ ఇదీసంగతి)

పులి వచ్చింది అంటూ పుకార్లు స్థానిక ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసింది. నగరంలో క్రిస్టియన్ కాలనీ లోని యస్ ఆర్ కాలేజి హాస్టల్ వద్ద ఫులాంగ్ వాగు సమీపంలో రెండు పులులు కనిపించాయని కొందరు స్థానికులు చెప్పడంతో అవే సోషియల్ మీడియా లో వైరల్ అయ్యాయి. దీనితో స్థానికుల్లో ఆందోళన వ్యక్తం అయింది. గురువారం రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు ఆప్రాంతంలో కాలు ముద్రలను గుర్తించే ప్రయత్నం చేసారు. కానీ దొరికిన ఆనవాళ్ల మేరకు పులి ఆ ప్రాంతంలో సంచరించినట్లుగా ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదని అధికారులు చెప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు



# 'అంబానీ, ఆదానీల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుంది'

(నిజామాబాద్ ఇదీసంగతి)




కిసాన్ మహా పంచాయత్ కార్యక్రమం నూతన ధర్నా చౌక్ లో విజయవంతమైందని తెలుపుటకు హర్షిస్తున్నామని అన్నారు. నేడు కిసాన్ మహా పంచాయత్ కార్యక్రమం జరిగింది. ఈ పంచాయత్ కార్యక్రమంలో ఎస్కేయం జిల్లా కమిటీ సభ్యులు సాయి రెడ్డి ఆహ్వానించగా... వేల్పూర్ భూమయ్య, సురేష్, సాయాగౌడ్, ఏం గంగాధరప్ప, గోవర్ధన్, గంగారెడ్డి, బొంబాయి గంగన్నలు అధ్యక్షత వహించారు. మహా పంచాయత్ వక్తలుగా.. ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఆకుల పాపయ్య, పెద్ది వెంకట్రాములు, కంజర భూమయ్య, బి దేవరాం,పి వెంకటేష్, భాస్కర్, గంగన్నలు మాట్లాడారు. కిసాన్ మహా పంచాయత్ కార్యక్రమంలో 200 మంది పైగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ కే యం నిర్వహిస్తున్న కిసాన్ మహా పంచాయత్ కు కార్మిక సంఘాలైన సిఐటియు, ఐఎఫ్టియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు ల నాయకులు ముసకు సుధాకర్, కటారి రాములు, దాసులు మద్దతుగా పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా వి ప్రభాకర్, ఆకుల పాపయ్య, పెద్ది వెంకట్రాములు, స్పీకర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం గత పోరాటంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాస్సారం చేస్తున్నదని, ఈ బీజేపీ ప్రభుత్వం అంబానీ – ఆదానీల కొరకే పని చేస్తుందని ఎద్దేవా చేశారు. దేశాన్ని అంబానీ – ఆధానీలకు కుదవబెట్టి మోడీ – అమిత్ షాలు ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. వలస పాలకులను తలపించే విధంగా మతోన్మాద పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జరుపుతున్న రైతాంగ పోరాటం పైన అనేక అణిచివేతలుకు పాల్పడుతున్నది. వారి వాహనాలను అడ్డుకోవడానికి రోడ్ల పైన మేకులు నాటించారు. మిలిటరీ ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారు. వాటర్ క్యాన్లు, రబ్బర్ బుల్లెట్లు, చివరికి నిజమైన బుల్లెట్లను ఉపయోగించి ఒక రైతు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైంది. బిజెపి ప్రభుత్వం అన్నదాత పండించిన పెట్టిన అన్నం తిని విశ్వాస రహితంగా ప్రవర్తించింది. అయినా తమ హక్కులను కాపాడుకోవడానికి పోరాటమే మార్గమని ఎంచుకొని రైతాంగం పోరాటాన్ని కొనసాగిస్తూ ఈరోజు ఢిల్లీ రామ్ లీలా మైదానంలో కిసాన్ మహా పంచాయత్ నిర్వహించింది. దేశ నలుమూలల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే అన్ని రాష్ట్రాలలో, అన్ని జిల్లాలలో మహా పంచాయత్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వానికి మా సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లిస్తారని, బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని, విద్యుత్ సవరణ బిల్లుని ఉపసంహరించాలని సూచించారు. అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయకుండా శ్రమదోపిడి చేయడానికి తీసుకొచ్చిన 4 కోడ్ లను రద్దుచేసి ఆ స్థానంలో బలమైన కార్మిక చట్టాలను చేయాలని సూచించారు. లేని పక్షంలో రైతాంగం,వ్యవసాయ కూలీలు, కార్మికులు, రైతాంగం పండించి పెట్టిన అన్నం తిన్న భారత ప్రజలందరూ ఏకమై మతోన్మాదులకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పెద్ది వెంకట్రాములు ఎస్కేయం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్త్రీ ఎక్కడ గౌరవించపడుతుందో అక్కడ సకల దేవతలు నిలయమై ఉంటారు : అర్బన్ ఎమ్మెల్యే





(నిజామాబాద్, ఇదీ సంగతి)

రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మహిళా శిశు, దివ్యంగుల మరియు వయోవృద్దుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు యత్య నార్యంతు పూజంతే రామంతు తత్ర దేవత అంటు ఎక్కడైతే స్త్రీలు గౌరవించపడతారో అక్కడ సకల దేవతలు నిలయమై ఉంటారని, స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని, స్త్రీ లేకపోతే ఈ సృష్టి లేదని, గమనం, జననం, సృష్టి ఉండాలంటే స్త్రీ ఉండాలని అన్నారు. స్త్రీని గౌరవించి పూజించే ఏకైక దేశం భారత దేశం అని, ఈ దేశాన్ని భారత మాత అంటు అమ్మల చూసుకుంటాం అని అన్నారు, ఒకప్పుడు ఒంటింటికి పరిమితం అన్న మహిళలు ఈ రోజు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారని అన్నారు. స్వతంత్ర సమరంలో కూడా ఎందరో వీర వనితలు తమ ప్రాణాలను అర్పించారాని ఝాన్సీ లక్ష్మి భాయ్, రాణి రుద్రమ్మ లాంటి వీర వనితలు మనకు ఆదర్శం అని, మహిళా శక్తి జాతీయ శక్తి అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి)మహిళలకు పెద్ద పీఠ వేసిందని అన్నారు ఒక సామాన్య గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపిది అన్నారు. మహిళల ఏళ్ల నాటి కల మహిళా రిజర్వేషన్ బిల్ కూడా అమలు చేసిన పార్టీ బిజెపి అని,మైనారిటీ ఆడబిడ్డల జీవితాలకు భరోసాగా త్రిబుల్ తలాక్ రద్దు చేసింది కూడా బిజెపి ప్రభుత్వమే అని,నరేంద్రమోడీ గత పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు మహిళల అభివృద్ధి, సాధికారత, కోసం తీసుకొచ్చారని అందులోనే భాగంగా ఉజ్వల యోజన, స్వచ్ భారత్, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్, జన్ దన్ ఖాతాలు, అవస్ యోజన ఇలా అనేక పథకాలు తీసుకురావడం జరిగిందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్, మేయర్ నీతుకిరణ్, కిరణ్ మయి, ట్రైన్ ఐఏఎస్, రసూల్ భీ జిల్లా సంక్షేమ అధికారి, నిరజరెడ్డి అడ్వకేట్ లోకల్ కమిటీ, వసుంధర, కృష్ణవేణి జిల్లా మైనారిటీ అధికారి, జ్యోతి సిద్దయ్య స్నేహ సొసైటీ, సంపూర్ణ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,చైర్ పర్సన్.మహిళా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



(బోధన్, ఇదీ సంగతి)

తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గల వినాయకుల భావి సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటారు ఆడుకునే సమయంలో బావి చుట్టూ గుమ్మిగుడి ఆడుకుంటున్నారు దాంతో వినాయకుల బావికి చుట్టుపక్కల ఎలాంటి రక్షణ జాలి లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే బావి చుట్టుపక్కల కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మాజిథ్ , సాయి , విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో పాల్గొన్న కోదండరాం

(నిజామాబాద్, ఇదీ సంగతి)

సెక్రటేరియట్ లో జీవో నెం. 317, జీవో నెం. 46 లపై జరుగుతున్న మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, శ్రీధర్ బాబుల టి.జె.ఎస్ అధినేత ప్రొ. కోదండరాం, అధికారులు పాల్గొన్నారు.



# మానవాళి సమస్యలకు మార్క్సిజమే పరిష్కారం

(నిజామాబాద్, ఇదీ సంగతి)



విశ్వమానవ ప్రేమికుడు, కార్మిక వర్గ సిద్ధాంతకర్త, ప్రపంచ మేధావి కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి శ్రామిక భవన్ లో విప్లవ నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... ప్రపంచ మానవాళి సమస్యల పరిష్కారానికి మార్క్సిజమే పరిష్కారమన్నారు. ప్రపంచంలోని మూడోవంతు జనాభాను ప్రభావితం చేసిన గొప్ప తత్వశాస్త్రం మార్క్సిజం అని అన్నారు. ప్రపంచంలోని కార్మిక వర్గానికి దిక్సూచి మార్క్సిజం అని అన్నారు. తన జీవితాంతం కార్మిక వర్గ ప్రయోజనాల కోసం అనేక రచనలు చేసి, కమ్యూనిస్టు మేనిఫెస్టో రాసి ప్రపంచ కార్మికులకు విముక్తి మార్గం చూపెట్టాడన్నారు. ప్రస్తుతం దేశంలో, ప్రపంచంలో కొనసాగుతున్న ప్రపంచీకరణ, సామ్రాజ్యవాద దుష్ఫలితాలకు పరిష్కారం మార్క్సిజమేనన్నారు. ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చిన కారల్ మార్క్స్ అజేయుడన్నారు. ప్రస్తుతం దేశంలో ఆశిస్తూ విధానాలు అమలవుతున్నాయని ఆరోపించారు. మార్క్సిజాన్ని ఆయా పరిస్థితులకు అన్వయించుకుంటూ ముందుకెళ్లాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, సహాయ కార్యదర్శి సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు డి.రాజేశ్వర్, డిచ్ పల్లి మండల కార్యదర్శి బి.మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, జిల్లా నాయకులు కిరణ్, రాందాస్, సాయరెడ్డి, లక్ష్మీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అత్యుత్సాహంతో అక్రమ అరెస్టులు చేయడంపై చర్యలు తీసుకోవాలని

(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ జిల్లా పరిధిలోమోర్తాడ్ హైవే రోడ్డు నిర్మాణ విషయంలో రైతుల అభిప్రాయాలు తీసుకునే సందర్భంగా పోలీసులు అతి ఉత్సాహంతో అక్రమ అరెస్టులు... చేస్తున్నారని ఫోన్ లాక్కొని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకుగురిచేసిన ఘటనపై చర్య తీసుకోవాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. ప్రభాకర్. అన్నారు. నిజామాబాద్ జిల్లా పరిధిలో మోర్తాడ్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం హైవే రోడ్డు నిర్మాణం విషయంలో 2023 గెజిట్ ప్రకారంగా పనులు జరగాలని రైతులు ఆర్‌డీవో ఏర్పాటుచేసిన మీటింగ్లో ఏకగ్రీవంగా కోరారు.. ఆ మీటింగ్ లో తాము కూడా పాల్గొన్నారన్నారు. ఆర్‌డీవో మాకు మాట్లాడే అవకాశం కల్పించారు. మా అభిప్రాయాన్ని జర్నలిస్టుల సమక్షంలో.. ఆర్మూర్ఏసీపి. మా అభిప్రాయాలు ప్రశాంతంగా శాంతియుతంగా వివరించాము.. ఈలోపు ఎసిపి. ఎక్కడి నుంచోఫోన్ రాగానే ఆర్ డిఓని పక్కకు తీసుకెళ్లి ఏదో మాట్లాడి ప్రశాంతంగా జరిగే మీటింగ్ ను డిస్టర్బ్ చేసే విధంగా పోలీసులు మా కార్యకర్తలు అరెస్ట్ చేయడానికి పూనుకున్నారన్నారు. ఇది ఏమి పద్ధతిని మీ ప్రశ్నించినందుకు నా ఎడమచేతు నొప్పి ఉండంగా కూడా (నా చేతుకు బ్యాండేజ్ ఉండగా) బలవంతంగా పెట్టించి లాక్కెళ్ళి పోలీస్ జీప్ లో ఎక్కేశారని ఫిర్యాదు చేశారు. అంతేకాదు... పోలీసుల దౌర్జన్యాలను ఫోటోలు తీస్తున్న విలేకరుల ఫోన్లు కూడా పొందుకున్నారు.. తిరిగి ఇచ్చారు... ఇందులో భాగంగానే మా కార్యకర్త నరేందర్ ఫోటోలు తీస్తుండగా బెదిరించి ఫోన్ గుంజుకున్నారన్నారు. తిరిగి ఇవ్వలేదు.. ఆర్మూర్ ఏసీపిని మా ఫోన్ ఇవ్వండి అని కోరగా... మోర్తాడ్ పిఎస్‌లో ఉంది.. వెళ్లి తీసుకోండి నేనుచెప్తానని అనగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి అడగగా ఫోటోలు వీడియోలు డిలీట్ చేస్తేనే ఇస్తాము లేకుంటే లేదని క రాకండిగా చెప్పారన్నారు., ఇది ప్రజాస్వామిక.. రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగినట్లు అవుతుంది.. ఫోను మేము తీసుకోలేదు.. దయచేసి తమరు జోక్యం చేసుకొని ఫోన్ ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.




రైతుల సమ్మతి లేకుండానే పోలీసుల బలగాలతో సర్వేను చేయించారు.. ఏ ఒక్క రైతు కూడా సంతకాలు చేయలేదని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాం... మొత్తం ఈ ఘటనపై విచారణ జరిపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని వేడెక్కించి మమ్మల్ని పదిమందిని అరెస్ట్ చేసి మోర్తాడ్.. భీంగల్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించి కేసులు నమోదు చేసి వ్యక్తిగత పూచి కత్తు పైన రాత్రి 7 గంటలకు విడుదల చేశారు. తమరు జోక్యం చేసుకొని ప్రజాస్వామ్యం పట్ల గౌరవం పెరిగే విధంగా చూడవలసిన కోరారు. అదేవిధంగా రైతులో ప్రభుత్వా వ్యతిరేక భావం వచ్చే విధంగా పోలీసులు ఉద్దేశా పూర్వకంగా... చూస్తున్నారని అనిపిస్తుందన్నారు.

ఇదీ సంగతి
జనం కోసం..
అక్షర సమరం

# జిల్లా అబ్కారిశాఖ కార్యాలయం ముందు లైన్ ధర్నా

(నిజామాబాద్, ఇదీ సంగతి)

సిరికొండ, ధర్పల్లి మండలాల్లో అక్రమ, నాసిరకం మధ్యం తయారు చేసి విక్రాయిస్తున్న మధ్యం మ్యాపియాపైచర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అబ్కారిశాఖ సూపర్ డెంట్ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు గ్రామాల్లో ఉన్న బెల్ట్ మద్యం షాపులను రద్దు చేసి చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికి అట్లాంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్న దాకలాలు లేవు. దీన్ని ఆసరాగా చేసుకొని మద్యం వ్యాపారులు ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, మండల కు చెందిన వైన్స్ ల యాజమాన్యాలు విచ్చలవిడిగా గ్రామాలను పంచుకొని నాసిరకం మధ్యం తయారు చేయడమే కాకుండా బెల్ట్ షాప్ లను నిర్వహిస్తు, నాసిరకం మద్యంను విక్రయిస్తు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. దీని వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్యం పాలు అవుతున్నారు. డబ్బు ఉంది అన్న ధీమాతో మమ్మల్ని ఎవరు ఎం చేయరు అన్న ధీమతో నాసిరకం మద్యం అమ్మకాలను జోరుగా సాగిస్తున్నారు. దీనితో ఇటు ప్రభుత్వ ఆదాయంకు, అటు ప్రజల ఆరోగ్యం కు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నారు. గ్రామాల్లో చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్న బెల్ట్ మద్యం షాప్ లపై విసిగి పోయిన గ్రామల్లోని యువత, మహిళా లు దాడులు చేసే అవకాశం కూడా ఉంది. కావున తమరు అక్రమ మధ్యాన్నీ చట్టవ్యతిరేకంగా విక్రయిస్తున్న మూడు వైన్స్ యాజమానులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలోకి తీసుకొని గ్రామాల్లో బెల్ట్ షాప్ లను అరికట్టాలని



విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్,ప్రజా సంఘాల డివిజన్, మండల నాయకులు. దామోదర్, బాబన్న, సాయరెడ్డి, లింబాద్రి, రమేష్ ,ఎర్రన్న , నాగయ్య, పండరి, బాబురావు, గంగమల్లు, సర్పంచ్ సాయిలు, బబ్లు, నరేష్, రవి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్‌కు పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించిన అదనపు డీసీపీ





(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని ఆర్మ్డ్ రిజర్వు విభాగం యందు విధులు నిర్వహిస్తున్న వల్లే శంకర్, పోలీసు కానిస్టేబుల్ : 1277 గారు తేది: 12-3-2024 నాడు టౌన్ 6 పి.యస్ పరిధి లోని ఎన్.ఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. తలకు గాయాలు కావడం వలన హుటాహుటిన జిల్లా ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించగా సీరియస్‌గా ఉండడం వలన హైదరాబాద్‌లోని కేర్ హాస్పటల్, బంజారహిల్స్ కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. నేడు అట్టి మృతదేహనికి నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పటల్ యందు పోస్టుమార్టం చేసి వారి కుటుంబానికి అందిచడం జరిగింది. నేడు ప్రభుత్వ హాస్పటల్ యందు ఇట్టి మృతదేహానికి నిజామాబాద్ అదనపు పోలీస్ డి.సి.పి ( ఎ.ఆర్) డి. శంకర్ నాయక్ హజరయి పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఒదార్చారు. పల్లే శంకర్ 1990లో కానిస్టేబుల్‌గా భర్తీ అయినారు. వీరికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉంది. ఈ సందర్భంగా ఎ.ఆర్ ఎసిపి కె.నాగయ్య, రిజర్వు ఇన్స్పెక్టర్ వెంకటి, ఆర్.ఎస్.ఐ దత్తు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బకు చెక్ పెట్టొచ్చు..!




హైదరాబాద్ (ఇదీ సంగతి)

అధికంగా ఎండలు ఉండే సమయాల్లో పనులు చెయ్యడం కానీ, బైక్ పై దూర ప్రాంతాలకు ప్రయాణించడం ద్వారా, కావాల్సిన నీరు తీసుకోకపోవడంతో బాడీ డీహైడ్రేషన్ కుగురవుతుంది. వడదెబ్బ తాకిన వ్యక్తి ని వెంటనే చల్లని ప్రదేశం కానీ, నీడ ప్రాంతానికి తీసుకువచ్చి స్పృహ అత్యంత వరకు ముఖంపై నీళ్లు చల్లి లేక ప్రయత్నం చేయాలి.. తర్వాత వెంటనే నెమ్మది నెమ్మదిగా కొద్ది కొద్దిగా నీరును తాగించాలి. తర్వాత సాధ్యమైనంత త్వరగా దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేపించాలి. వడ దెబ్బ తాకిన వ్యక్తి చుట్టూ జనాలు గుమికూడి.. ఉండకుండా గాలి తగిలే విధంగా నీడ ప్రాంతంలోకి తీసుకొని పోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి కాలం వచ్చిందంటే చాలు.. ప్రతి ఒక్కరూ వడదెబ్బ తగలకుండా చలువ చేసే పదార్థాలను మరీ ముఖ్యంగా చెప్పాలంటే ద్రవ పదార్థాలను తీసుకునేందుకు ప్రయత్నించాలని, ఉదాహరణకు నీరు, కొబ్బరినీరు, మజ్జిగ, నిమ్మకాయ షర్ బత్తీసుకోవడం ద్వారా.. మన బాడీ ఎండ తీవ్రతకు డిహైడ్రేట్ కాకుండా రక్షించుకున్న వారమవుతామని వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండలో పని చేయకుండా, ఎండ తీవ్రత తక్కువగా ఉన్న సమయాల్లో, లేకపోతే.. పనిచేసే వేళలను మార్చుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో ద్విచక్ర వాహనాలపై కానీ, ఇతర వాహనాలపై సుదూర ప్రాంతాలకు ప్రయాణించడం శ్రేయస్కరం కాదని వైద్యులు చెప్తున్నారు.

Published by **NARSA GOUD** on behalf of **IDEE SANGATHI** Publications Ltd., at H.No.12-64, Gouds Colony, (V) Khanapur, MDL&Dist.Nizamabad-503003, Telangana. and printed by him at SUPRIYA Offset Printers, Thumma Buchaiah Complex, Jawahar Road, Pusalagally, Nizamabad-503001, Telangana. **RNI Regd.No. TELTEL/2013/49476**. Phone: 9575696666,
Editor: **NARSA GOUD**, Responsible for selection of News under the PRB ACT.